# బీసీ కాలనీ గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం





ప్రత్యేక పూజలలో పాల్గొన్న సాయి సన్నిధి ట్రస్ట్ చైర్మన్ ధనుంజయ దంపతులు, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ సదానందం, చింతపల్లి ఎస్ ఐ బి. యాదయ్య చైర్మన్, సర్పంచ్,ఎంపీటీసీ లను సన్మానించిన గోవిందు యాదగిరి.

**చింతపల్లి, సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చింతపల్లి మండల కేంద్రం బీసీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన మహాగణపతికి గురువారం సాయంకాల సమయాన మండపం వద్ద వేద పండితుడు ఆదిత్యుని సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో చింతపల్లి సాయిసన్నిధి ఆలయ చైర్మన్ ధనుంజయ దంపతులు అదేవిధంగా చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ సదానందం, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ యాదయ్య, చెట్లపల్లి ప్రసాద్, గోవిందు గిరి ఆధ్వర్యంలో వేదమంత్రాల సాక్షిగా గణనాథునికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం యువ నాయకుడు గోవింద్ యాదగిరి ప్రత్యేక పూజలు పాల్గొన్న వారందరికీ శాలువాలతో సత్కరించారు. అనంతరం మహాఅన్నదాన్నన్ని నాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందు యాదగిరి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ముగించుకున్నామని శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని చింతపల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాగణపతి ఆశీర్వాదం తీసుకొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ గనిసత్వ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారులి

# తీదేడు గ్రామ యాదవ్స్ కాలనీలో ఘనంగా గణనాథుని శోభాయాత్ర





**చింతపల్లి, సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ని యాదవుల కాలనీ వద్ద గణనాథుని వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో పాటపాడి లడ్డును 41,500/- వేల రూపాయలతో దక్కించుకున్న శివర్ల వెంకటయ్య తండ్రి లచ్చయ్య. కలశం చెంబును దాసరి సత్తయ్య 12,000/- వేల రూపాయలకు,పండ్లను 12,000/- లకు శివర్ల రాజయ్య దక్కించుకున్నారు.లడ్డు,కలశం చెంబు,పండ్లను వేలం పాటలో దక్కించుకున్న వారిని కమిటి సభ్యులు సన్మానించారు.అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపై గణనాథుని ఆశీస్సులు ఉండా లని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. అనంతరం వాద వాడల శోభాయాత్రలో గణనాథని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి ఆటపాటలతో, డిజె సౌండ్ సిస్టంతో నృత్యాలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యాదవ కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీదేడు, ఆరెగడ్డ గణనాథని శోభాయాత్ర, నిమజ్జనం





**చింతపల్లి, సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలం,తీదేడు గ్రామంలో అరేగడ్డ వద్ద కొలువైన గణనాథుని దగ్గర గురువారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో లడ్డును 30116 రూపాయలతో పాట పాడి దక్కించుకున్న తీదేడు గ్రామనికి చెందిన గునమోని శ్రీనివాస్ ముదిరాజ్. అనంతరం శోభాయాత్రలో భజనలు కోలాటాలతో యువతీ యువకులు గ్రామ ప్రజలు డిజె సౌండ్ సిస్టం లో స్టెప్పులు వేస్తూ అలరించారు అనంతరం సాయంత్రం సమయాన గణపతిని గంగమ్మ ఒడిలోకి సాగనంపడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,షైక్ బాలేమియా,మద్రు మీనా రావు,కొరివి యాదగిరి,కల్లు శ్రీను,మర్ల శ్రీరాములు,నిమ్మల రాజశేఖర్ రెడ్డి,గునమోని శ్రీనివాస్,దాసరి ముత్తయ్య,మర్ల శేఖర్,కాయితి వెంకట్ రెడ్డి,ఐతమోని మల్లయ్య,రసిక వెంకటేష్,నిమ్మల లక్ష్మ రెడ్డి,నెలపట్ల మురళి కాయితి బుచ్చి రెడ్డి,కాయితి కృష్ణా రెడ్డి,,అంకం చెన్నయ్య,దాసరి మల్లేష్,ఉడుత లింగయ్య,కాయితి పెద్ద కొండల్ రెడ్డి,రెడ్డి చంద్రయ్య,ఇదమోని శ్రీను,గునమోని వెంకటేష్,రసిక శంకర్ ఇదమోని శంకర్ యాదవ్,బెక్కం శ్రీను,సందే లక్ష్మయ్య,సందే బిక్షం,సందే వెంకట్,జక్కుల మల్లయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభకు

# బయలుదేరిన పట్నం ముఖ్య నాయకులు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఈసి శేఖర్ గౌడ్ (మామ) ఆధ్వర్యంలో పిసీసీ మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభకు బయలు గురువారం నాడు దేరిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖ్య నాయకులు.నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నగరంలో ని రవీంద్ర భారతిలో బీసీ, మైనార్టీ, ఎస్సీ ,ఎస్టీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మహేష్ కుమార్ గౌడ్ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సన్మాన సభకుఇబ్రహీంపట్నంనియోజకవర్గం బీసీ ముద్దు బిడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈసి శేఖర్ గౌడ్ (మామ) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రవీంద్ర భారతిలో జరిగే సన్మాన సభకు బయలు దేరి వెళ్ళాడం జరిగింది. ఈ సందర్భంగా ఈసి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఒక గౌడ బిడ్డను బీసీ నేతను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి గా నియమించి నందుకు రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నామినేట్ కమిటీలలో కూడా బీసీ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి సీనియర్ నాయకులకు పార్టీ పదవులో కానీ నామినేట్ కమిటీలలోకాని అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్ర్యమంలో ఇబ్రహీంపట్నం నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాండల శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఎరుకల దేవ గౌడ్, యాచారం మండలం మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేష్, అబ్దులపూర్ మెట్ మండలం మాజీ ఎంపి పి దన్ రాజ్ గౌడ్, మంచాల మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుసరి బాలశివుడు గౌడ్, మాధగోని జంగయ్య గౌడ్, వైయస్ అర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి,నాయకులు ముత్యాల శ్రీహరి, తంబల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైపు లైన్ విస్తీరణ పనులను శంకుస్థాపన

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** దేవరకొండ పట్టణ పరిధిలోని 7వ వార్డు %హ×జ% కాలనీలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ మంచి నీటి పైపు లైన్ విస్తీరణ పనుల పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు అనంతరం కాలనీ వాసులు మరియు కౌన్సిలర్ కలిసి ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శంకుస్థాపన :- నేనావత్ బాలు నాయక్



దేవరకొండ మున్సిపాలిటీ లోని 11వ వార్డు కరుణ నగర్ కాలనీలో -నిధుల నుంచి మంజూరు అయినా 5.0 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,పట్టణ వైస్ చైర్మన్ రహత్ అలీ, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, వడత్య దేవేందర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ, సుజీత్, సుభాష్ నాయక్, థౌఫిక్,మున్సిపల్ కమిష నర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ %ూజు% రాజు, వార్డు కౌన్సిలర్ తస్కిం సుల్తానా, నాజ్మ బేగం, పున్నబోయిన సైదులు,మాజీ సర్పంచ్ తుల్చా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బాలగణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శోభయాత్ర




**చింతపల్లి, సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి** చింతపల్లి మండలంలోని గడియ గౌరారం గ్రామంలో బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నవరాత్రులు గురువారంతో ముగియడంతో మండపం వద్ద గురువారం ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు, ఉజ్జిని విద్యాసాగర్ రావు తదితర గ్రామస్తులు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం ఘనంగా గడియ గౌరారం గ్రామ వీధుల గుండా ఆటపాటలతో అలరిస్తూ గంగమ్మ ఒడిలోకి గణనాథుని నిమజ్జనం చేయడం జరిగింది. నవరాత్రులు పూర్తిచేసుకుని శోభయాత్రలో పాల్గొని నిమజ్జనాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వరికుప్పల వెంకట్ రాములు ధన్యవాదములు తెలిపారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్






**చింతపల్లి, సెప్టెంబర్ 19 శాసనసభ న్యూస్ ప్రతినిధి** దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 12 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ గురువారం జరిగింది . కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, చెక్కును అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమం లో చింతపల్లి నూతన తహసిల్దార్ రమాకాంత్ శర్మ, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ , కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మాస భాస్కర్ , కాసారపు శ్రీను, నర్సింహ్మా,నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రాజు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నాని యాక్షన్ మోడ్

## నాని ఓదెల 2 సినిమా సర్‌ప్రైజ్ న్యూస్

సరిపోదా శనివారం హిట్‌తో జోష్ మీదున్నాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని ఇప్పటికే హిట్ 3 ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టిన నాని.. ఇటీవలే సినిమా అప్‌డేట్ కూడా అందించాడని తెలిసిందే. కాగా మరోవైపు బాక్సాఫీస్‌ను షేక్ చేసిన మాస్ ఎంటర్‌టైనర్ దసరా కు సీక్వెల్ కూడా వస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఎవరూ ఊహించని విధంగా 2 ప్రాజెక్ట్ గురించి సర్‌ప్రైజ్ వార్తను సోషల్ మీడియా ద్వారా అందరితో పంచుకున్నాడు శ్రీకాంత్ ఓదెల. 2023 మార్చి 7న దసరాకు చెప్పిన చివరి కట్, షాట్ ఒకే. 2024 సెప్టెంబర్ 18న నానిఓదెల 2 సినిమా అనౌన్స్ మెంట్ కోసం మళ్లీ యాక్షన్ అని చెప్పడం. 48, 470,400 సెకన్లు అయిపోయా.. నా నెక్ట్స్ సినిమాకు ప్రతీ సెకన్‌ను చిత్తశుద్ధితో వినియోగించా. దసరా కంటే 100 రెట్లు ప్రభావం చూపించబోతుందని హామీనిస్తున్నా.. షూటింగ్ అప్‌డేట్ షేర్ చేసుకున్నాడు శ్రీకాంత్ ఓదెల. ఫైరింగ్ మూడ్‌లో ఉన్న ఫస్ట్ షాట్ దసరా సీక్వెల్ ఎలా ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది. అనౌన్స్‌మెంట్ వీడియో త్వరలోనే విడుదల కానుంది. ఈ చిత్రాన్ని దసరా తెరకెక్కించిన నిర్మాత సుధాకర్ చెరుకూరి ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో హీరోయిన్, ఇతర నటీనటులు, మ్యూజిక్ డైరెక్టర్ తదితర వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని 2025లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.




# జవాన్ రికార్డ్ బ్రేక్.. హయ్యెస్ట్ గ్రాసర్‌గా శ్రద్ధాకపూర్ స్త్రీ 2


బాలీవుడ్ యాక్టర్లు శ్రద్ధా కపూర్ రాజ్ కుమార్ రావు నటించిన సీక్వెల్ 'స్త్రీ 2' అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజైంది. స్త్రీ 2 ఇప్పటికే ఓపెనింగ్ డేన ఫైటర్, కల్కి 2898 ఏడీ (హిందీ) వసూళ్లను అధిగమించడంతోపాటు ఈ ఏడాది హిందీ సినిమాలో బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్ ప్రాజెక్ట్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. రెండో వారంలోనే రూ.400 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై ఈ ఏడాది అత్యధిక గ్రాస్ సాధించిన సినిమాగా నిలిచి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. తొలి రోజు నుంచే ఏదో రికార్డుతో వార్తల్లో నిలుస్తున్న స్త్రీ 2 ఏకంగా ఇండియా బాక్సాఫీస్ వద్ద హయ్యెస్ గ్రాస్ సాధించిన హిందీ సినిమాగా నిలిచింది. స్త్రీ 2 ఇప్పటివరకు రూ.586 కోట్లు వసూళ్లు రాబట్టి.. షారుక్ ఖాన్ జవాన్ పేరు మీదున్న (రూ.582 కోట్లు) రికార్డ్‌ను బీట్ చేసింది. హార్రర్ కామెడీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఏ స్థాయిలో ఎంజాయ్ చేస్తున్నారో తాజా ఫిగర్ చెప్పకనే చెబుతోంది.. ట్రేడ్ అనలిస్టుల ప్రకారం జవాన్ 57 రోజుల్లో పై ఫిగర్‌ను చేరుకుంటే.. స్త్రీ 2 మాత్రం కేవలం 34 రోజుల్లో టాప్ గ్రాసింగ్ ఫిల్మ్‌గా నిలువడం విశేషం. తక్కువ టైంలో స్త్రీ 2 రూ.600 కోట్ల క్లబ్‌లోకి ఎంటరయ్యే దిశగా ముందుకెళ్తూ.. కొత్తగా విడుదల కాబోయే స్టార్ యాక్టర్ల సినిమాలకు పెద్ద టాస్క్‌నే ముందుంచిందని తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు.



# తమిళోళ్లు పడిపోయారు.. ఇక మనోళ్లే

బాలీవుడ్ హీరోయిన్లు దక్షిణాది సినిమాల్లో నటించిన సందర్భాల్లో ఆయా చిత్రాల ప్రమోషనల్ ఈవెంట్లకు వస్తే.. పొడి పొడిగా లోకల్ భాషలో రెండు ముక్కలు మాట్లాడడం చూస్తుంటాం.ఆ రెండు మూడు ముక్కలు మాట్లాడ్డమే గొప్ప అని ఫీలవుతుంటారు. దక్షిణాది మూలాలున్న వాళ్లు కూడా ఇక్కడి భాషలు మాట్లాడే ప్రయత్నం పెద్దగా చేయరు. కానీ తాను ఆ కోవకు చెందనని చాటుతోంది జాన్వి కపూర్. తెలుగమ్మాయి అయిన శ్రీదేవి తనయురాలు అయిన జాన్వి.. తన మూలాలను మరిచిపోలేదని అనిపిస్తోంది. 'దేవర' సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెడుతున్న జాన్వి.. ఈ చిత్రాన్ని తమిళంలో ప్రమోట్ చేయడానికి చెన్నైకి వెళ్ళింది. అక్కడ స్పష్టమైన తమిళంలో మాట్లాడి తమిళులను పడేసింది. తన ప్రసంగాన్ని ఇంగ్లిష్‌లోనే మొదలుపెట్టినప్పటికీ.. ఎక్కువ గ్యాప్ లేకుండా తమిళంలోకి వెళ్లిపోయింది. తమిళంలో మాట్లాడ్డం మొదలుపెట్టగానే ఏవో రెండు మూడు మాటలు బట్టీ కొట్టుకుని వచ్చి ఉంటుందని అనుకున్నారు విలేకరులు. కానీ ఆమె స్పష్టంగా తమిళంలోనే ఒక్కో వాక్యం పూర్తి చేస్తూ వెళ్లింది. తనకు చెన్నై ఎంత స్పెషలో ఆమె వివరించింది. చిన్నతనంలో తన తల్లితో ఉన్న మంచి జ్ఞాపకాలన్నీ చెన్నైతో ముడిపడినవే అని.. తనకిప్పుడు ఇంటికి తిరిగొచ్చినట్లు అనిపిస్తోందని.. ఆమెకు ఈ ప్రాంతం చాలా స్పెషల్ అని జాన్వి చెప్పుకొచ్చింది. తన తల్లిని ఇక్కడి వాళు ఎంతో ఆదరించారని.. తనకు కూడా అలాంటి ప్రేమనే పంచాలని ఆమె కోరింది. చాలా వినమ్రంగా, ఏ తడబాటూ లేకుండా చక్కటి తమిళంలో జాన్వి మాట్లాడడంతో భాషాభిమానం ఎక్కువగా ఉండే తమిళ జనాలు ఫిదా అయిపోయారు. శ్రీదేవి తెలుగమ్మాయే అయినా ఆమె చాలా ఏళ్లు చెన్నైలోనే ఉంది.

# స్పిరిట్ కోసం క్రేజీ విలన్ జంట ?



దేవర పార్ట్ 1 విడుదల కోసం అభిమానులతో సమానంగా విలన్‌గా నటించిన సైఫ్ అలీ ఖాన్ ఆతృతగా ఎదురు చూస్తున్నాడు. ఇది ఖచ్చితంగా తనకు పెద్ద బ్రేక్ అవుతుం దనే నమ్మకంగా ఉన్నాడు. ఆదిపురుష్ తో మనకు గతంలో పరిచయమైనప్పటికీ దాన్ని అసలు డెబ్యూగానే పరిగణించడం లేదు సైఫ్. ఇదిలా ఉండగా ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందబోయే స్పిరిట్ లో ప్రతినాయకుడిగా సైఫ్ అలీ ఖాన్ ని సంప్రదించినట్టు లేటెస్ట్ గాసిప్. యానిమల్ చివరి ముప్పావు గంటలో బాబీ డియోల్ ని చూపించిన తీరు ఏ స్థాయిలో ప్రశంసలు దక్కించుకుందో చూశాం. అదే తరహాలో అంతకు మించి అనేలా స్పిరిట్ విలన్ ని డిజైన్ చేశారని ఇన్ సైడ్ టాక్. అంతే కాదు ప్రభాస్ పోషించిన పోలీస్ ఆఫీసర్ పాత్రని కవ్వించేలా వయొలెంట్ భార్యా భర్తల క్యారెక్టర్లు ఉంటాయని, సాధ్యమైతే కరీనా కపూర్ నే సైఫ్ కు జోడిగా తీసుకోవాలని ట్రై చేస్తున్నారట. మహేష్ బాబు అర్జున్ లో ప్రకాష్ రాజ్, సరితా టైపన్న మాట. ప్రస్తుతానికి పుకారు దశలోనే ఉంది కాబట్టి నిర్ధారణగా నిజమా కాదాని చెప్పలేం కానీ ఇటీవలే ఒక సౌత్ ప్యాన్ ఇండియా మూవీకి కరీనా సైన్ చేసిన మాట అయితే వాస్తవం.



# హిట్టు వల్ల ఆనందం.. సత్య వల్ల అయోమయం

రాజమౌళి కుటుంబం నుంచి వచ్చాడనే పేరు, కీరవాణి వారసుడనే బ్రాండ్ హీరోగా శ్రీసింహకు తొలినాళ్లలో ఉపయోగపడ్డాయి కానీ అతనితో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ఎగబడలేదు.కారణం సక్సెస్ రేట్ లేకపోవడమే.మత్తు వదలరాతో సూపర్ డెబ్యూ అందుకున్నప్పటికీ తర్వాతి సినిమాలు కనీస స్థాయిలో మెప్పించలేక చతికిలబడ్డాయి. తెల్లవారితే గురువారం వచ్చిన సంగతే మూవీ లవర్స్ మర్చిపోగా దొంగలున్నారు జాగ్రత్త వెనుక పెద్ద నిర్మాణ సంస్థ ఉన్నప్పటికీ లాభం లేకపోయింది . భాగ్ సాలే టైటిల్ కు తగ్గట్టే ప్రేక్షకులను పరిగెత్తిస్తే ఉస్తాద్ కు కాసిన్ని క్రిటిక్స్ ప్రశంసలు తప్ప డబ్బులు రాలేదు. ఇంత గ్యాప్ తర్వాత మత్తు వదలరా 2తో శ్రీసింహకో హిట్టు పడింది. ఇది సంతోషించాల్సిన విషయమే కానీ సింహ భాగం క్రెడిట్ కమెడియన్ సత్య అకౌంట్ లోకి వెళ్లిపోవడంతో పేరుకి హీరోనే అయినా శ్రీసింహకు ఒరిగింది పెద్దగా లేదనే కామెంట్స్ ఆడియన్స్ నుంచే వినిపిస్తున్నాయి. నటన పరంగా తను మెరుగయ్యాడు.ఎక్స్ ప్రెషన్లు మునుపటి కంటే బాగా పలుకుతున్నాయి. కానీ ఈ టాలెంట్ అంతా సత్య ఓవర్ షాడో చేసేశాడు. మత్తు వదలరా 2 ఎందుకు చూడాలనే కారణానికి వన్ అండ్ ఒన్లీ రీజన్ అయిపోయాడు. దీంతో శ్రీసింహకు ఆనందం, అయోమయం రెండూ కలిగాయి. సోలోగా తనకు పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా వస్తేనే మార్కెట్ పరంగా ఏదైనా ఆశించవచ్చు. తండ్రి ఆస్కార్ విజేత అయినప్పటికీ సంగీతం వైపు కాకుండా యాక్టింగ్ ని సీరియస్ గా తీసుకున్న శ్రీసింహ కాలభైరవ లాగా మ్యూజిక్ డైరెక్షన్ జోలికి వెళ్లడం కన్నా నటుడిగా ఎదగడం మీద దృష్టి పెడుతున్నాడు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918